# ముక్కోపి సాక్ష్యం

## ఎర్లీస్టాన్లీ గార్డ్నర్

యుందని సూచించాడు నెస్బిట్. అప్పుడే కొత్తగా పని ప్రారంభించిన బెర్నాల్ తన తెలివితేటలు ఎలాంటివో నిరూపించుకునే ఉత్సాహంతో వున్నాడు. కొత్త వాల్టు ఏర్పాటు వేయాలని నెస్బిట్ చేసిన సూచన తోసిపారేస్తూ పాత వాల్టుకే కొత్త అలారంతో పాటు రాత్రిపూట కాపలా కాయడానికి స్పెషల్ నైట్ వాచ్‌మన్‌ని కూడా ఏర్పాటు చేసి ఆ విధంగా కొత్త వాల్టుకయ్యే ఖర్చు మిగిల్చాడనిపించుకున్నాడు.

అదే ఇప్పుడు కొంప ముంచింది.

నెస్బిట్ సలహా కాదని తానే ఏర్పాటు చేసిన కొత్త అలారం, కొత్త వాచ్‌మన్ లక్షడాలర్ల దోపిడీ నివారించలేకపోయారు.

కంపెనీ హెడ్డాఫీసు షికాగోలో ఉంది. ఇప్పుడు జరిగిన దొంగతనం గురించి హెడ్డాఫీసుకు రిపోర్టు రాసి పంపాల్సిన గురుతర బాధ్యత తనదే.

పాత వాల్టు మార్చి కొత్తది ఏర్పాటు చెయాల్సిన అవసరం గురించి నెస్బిట్ రాసి పంపిన మెమో ఇప్పటికీ ఆఫీసు ఫైళ్ళల్లో అలాగే వుంది. దానికిప్పుడు షికాగోకు సమాధానం చెప్పుకోవలసివాడు తనే.

అలాంటి పరిస్థితిలో ఏం చేయాలో తోచక బెర్నాల్ ఇబ్బందిలో పడిపోయాడు.

## 2

లాయర్ పెర్రిమేసన్ జెబ్సన్ సిటీకి కొంచెం దూరంలో కొండదారి వెంట తన కారు శరవేగంగా పోనిస్తున్నాడు.

ఆ వారాంతంలో ఫిషింగ్ ట్రిప్పు వేయాలని కొంత కాలంగా ప్లాన్ వేసుకుంటూ వస్తున్నాడతను. క్రితం సాయంత్రమే బయల్దేరాల్సింది. తీరా సమయం వచ్చేసరికి ఓ కేసులో జ్యూరీ తన నిర్ణయం ప్రకటించడానికి అర్థరాత్రి దాకా సమయం తీసుకుంది. దాంతో అర్థరాత్రికి గానీ అతను కదల్లేక పోయాడు. ప్రస్తుతం జెబ్సన్ సిటీ దాటి వెళ్తున్న సమయానికి ఉదయం ఎనిమిదన్నరైంది టైం.

చేపలు పట్టే పరికరాలన్నీ డిక్కీలో వున్నాయి. కోర్టు నుంచి బయటికొస్తున్నప్పుడు అతనే సూట్లో వున్నాడో ఇప్పుడూ అదే సూట్లో వున్నాడు. అర్థరాత్రి నుంచి డ్రైవింగ్ చేస్తూనే ఉండడం వల్ల అతని మనసు చల్లని కొండగాలి కోరుకుంటోంది.

రోడ్డుమీద ఓ మలుపు తిరిగే సరికి ఉన్నట్టుండి ఓ రెడ్ లైటు నిద్రలేమికి బరువుగా వున్న అతని కళ్ళలో సూటిగా గుచ్చుకుంది. దాంతో పాటే ఎదురుగా రోడ్డు మధ్యన ఓ బోర్డు దర్శనమిచ్చింది —'స్టాప్ — పోలీస్'.

ఇద్దరు పోలీసాఫీసర్లు అతని దారి అటకాయించారు. ఆ ఇద్దర్లో ఒకతని మొహం కరుగ్గా వుంది. చేతిలో 30–30 రైఫిల్ పట్టుకున్నాడు. ఓ సిల్వర్ బ్యాడ్జి అతని చొక్కాకు తగిలించి వుంది. రెండో ఆఫీసర్ ఓ మోటార్ సైకిల్తో ఆ బోర్డు దగ్గర నిలబడ్డాడు. పెర్రిమేసన్ తన కారాపు చేశాడు.

సిల్వర్ బ్యాడ్జి తగిలించుకున్న పోలీసాఫీసర్ ముందుకొచ్చాడు.

"మీ డ్రైవింగ్ లైసెన్స్ చూడాలి. జెబ్సన్ సిటీలో పెద్ద దొంగతనం జరిగింది'' అన్నాడతను.

"అలాగా? గంట క్రితం నేను జెబ్సన్ సిటలోనే వున్నాను. అప్పుడేం గొడవున్నట్టు కనిపించలేదు'' అన్నాడు మేసన్.

"అప్పట్నుంచీ మీరెక్కడున్నారు?''

"ఓ చిన్న రెస్టారెంట్లో టిఫిన్ చేయడానికి ఆగాను.'' అంటూ తన డ్రైవింగ్ లైసెన్సు అతనికందించాడు మేసన్.

అతనా డ్రైవింగ్ లైసెన్సు వైపు చూశాడు.

"ఓ పెర్రి మేసనంటే మీరే! మీరు పెద్ద క్రిమినల్ లాయర్ కదూ?'' అన్నాడు.

"క్రిమినల్ లాయర్ కాదు, ట్రయిల్ లాయర్'' ఓర్పుగా అన్నాడు మేసన్. "క్రిమినల్ కేసులు కూడా అప్పుడప్పుడు వాదిస్తుంటాను'' చెప్పాడు.

"మీరిక్కడేం చేస్తున్నారు?''

"ఫిషింగ్ ట్రిప్పు మీద వెళ్తున్నాను''.

ఆ పోలీసాఫీసర్ అతనివైపు అనుమానంగా చూశాడు.

"అయితే మీరు ఫిషింగ్ డ్రెస్సులో ఎందుకు లేరు?'' అడిగాడు.

మేసన్ నవ్వి "నేనిప్పుడు చేపలు పట్టడం లేదు కాబట్టి'' అన్నాడు.

"చేపలు పట్టడానికే వెళ్తున్నానన్నారుగా?''

"అలాగైతే ఈ రాత్రికి నేను నిద్రపోవాలని కూడా అనుకుంటున్నాను. మీ అభిప్రాయం ప్రకారం నేను నైట్ డ్రెస్సులో వుండాలి'' అన్నాడు మేసన్.

పోలీసాఫీసర్ కనుబొమలు ముడివేశాడు.

అతని వెంట వున్న ట్రాఫిక్ పోలీసాఫీసర్ మాత్రం ఆ మాటకు నవ్వేస్తూ పెర్రిమేసన్ వెళ్ళడానికి దారిచ్చారు.

★ ★ ★ ★ ★ ★

పై సంఘటన జరిగాక కొత్త వార్తలకోసం తహతహలాడే స్థానిక పత్రికా విలేఖరి ఒకతనుల ఆ పోలీసాఫీసర్ని కలుసుకున్నాడు.

"జెబ్సన్ కంపెనీ చోరీ కేసులో హాటుగా ఏదైనా న్యూసుంటే నా మొహాన పడేయకూడదా?'' అన్నాడతను.

"పడేస్తాను, రాసుకో'' చెప్పాడా పోలీసాఫీసర్.

ఆ మార్నాడు మెట్రోపాలిటన్ పేపర్లన్నింటిలోనూ ఓ వార్త పడింది. జెబ్సన్ కంపెనీ ఇనప్పెట్టె దోచేసుకున్న దొంగ తరఫున ప్రఖ్యాత లాయర్ పెర్రిమేసన్ వాదించవచ్చుననడమే ఆ వార్త సారాంశం.

## 3

ఆ మర్నాడు మధ్యాహ్నం పెర్రిమేసన్ ఆఫీసుకు

పెర్రిమేసన్ పరిశోధన మీరు చదువుతున్నారు

ఫోన్ చేస్తూనే అడిగింది డెలా— "మీరు కొండ ప్రాంతానికి వెళ్ళడం సెలవు గడపడానికి అనుకున్నానే?"

"అవును. ఏం?"

"జెబ్సన్ కమర్షియల్ కంపెనీని దోచుకున్న దొంగ తరఫున మీరు వాదించబోతున్నారని పేపర్లలో వచ్చింది."

"ఆ దొంగతనం గురించి నేనూ విన్నాను. దొంగతనాన్ని వాళ్ళు పసిగట్టకముందు నేను జెబ్సన్ సిటీ గుండా వెళ్ళాను. బ్రేక్‌ఫాస్టు కోసం అక్కడే కొంచెం సేపాగి మళ్ళీ బయల్దేరే సరికి రోడ్డు బ్లాక్‌లో ఇరుక్కున్నాను. బహుశా ఆ ఇన్స్‌పెక్టరెవరో నన్ను యాక్సెసరీ ఆఫ్టర్ ది ఫ్యాక్టు అనుకున్నాడేమో" అన్నాడు మేసన్.

"పోలీసులు హార్వే కార్బిన్ అనే మనిషిని పట్టుకున్నారు. అతనిమీద కేసు బలంగానే వున్నట్టుంది. అతనే దొంగ అనడానికి రహస్యమైన సాక్ష్యమేదో తమ దగ్గరుందని చూచాయగా అంటున్నారు. కేసు విచారణకు వచ్చేదాకా అదేమిటో బయట పెట్టరట."

"అతనేనా నేరస్తుడు?" అడిగాడు మేసన్.

"పోలీసులు అవునంటున్నారు. అతను పాత నేరస్తుడట. ఆ విషయం గురించి కంపెనీ అధికారులకు తెలిసింది. వెంటనే అతన్ని టవును వదిలిపెట్టి పొమ్మన్నారు. దొంగతనానికి ముందురోజు సాయంత్రం జరిగిన సంగతది."

"ఆ మాత్రానికేనా?" అన్నాడు మేసన్.

"వెల్, యూ సీ, జెబ్సన్ సిటీ అనేది ఇండస్ట్రియల్ టవును. అక్కడున్నది ఒకే ఒక్క ఇండస్ట్రీ. అక్కడి ఇళ్ళన్నీ కంపెనీకే చెందుతాయి. కంపెనీలో పనిచేసే ఉద్యోగస్తులకు ఆ ఇళ్ళు అద్దెకిస్తారు. బయటెక్కడైనా వుంటానికింత నీడ దొరికేంతవరకూ కార్బిన్ భార్యనీ, కూతుర్నీ అక్కడే వుండవచ్చన్నారట. అయితే కార్బిన్‌ని మాత్రం వెంటనే టవును వదిలిపెట్టి పొమ్మన్నారు. ఏం? మీకు ఇంట్రెస్టింగ్‌గా అనిపించడం లేదా?"

"నాకేమాత్రం ఇంట్రెస్టింగ్‌గా అనిపించడం లేదు. అయితే, మళ్ళీజెబ్సన్ సిటీగుండానే వస్తామగా. అప్పుడక్కడ ఆగి లోకల్ గాసిప్ ఏమిటో కనుక్కుంటాను," చెప్పాడు మేసన్.

"ఆ పనిమాత్రం చెయ్యొద్దు" హెచ్చరించిందామె.

"ఈ కార్బిన్ అనేవాడు బొత్తిగా నిస్సహాయుడిలా కనిపిస్తున్నాడు. నిస్సహాయులంటే మీకెంత ప్రేమో నాకు బాగా తెలుసు."

ఆమె గొంతులో ధ్వనించిన భావమేదో పెర్రిమేసన్‌కు అనుమానం కలిగించింది.

"కొంపదీసి నీ దగ్గరికెవరైనా రాలేదుగా డెలా?"

"ఒక విధంగా వచ్చారనే చెప్పాలి. కార్బిన్ భార్య మీరు తన భర్త తరఫున వాదించబోతున్నారని పేపర్లో చదివింది. దాంతో పాపం బోలెడు సంతోషపడిపోతోందావిడ. ఈ కేసులో తన భర్తని ఇరికించడం అన్యాయమని ఆవిడ అభిప్రాయం. అతనికున్న క్రిమినల్ రికార్డు గురించి ఆమెకూ తెలీదు. అయితే భర్తంటే ఆమెకు చాలా ప్రేమ. అతనికి అండగా నిలబడుతోంది."

"నువ్వామెతో మాట్లాడావా?" అడిగాడు మేసన్.

"ఫోన్లో చాలాసార్లు మాట్లాడాను. పేపర్లలో వచ్చిన వార్త నిజం కాకపోవచ్చునని చల్లగా అసలు విషయం చెప్పేశాను. కార్బిన్ ఇందులో పీకల్దాకా ఇరుక్కున్నట్టే చీఫ్. భార్య చేతికతను యాభై డాలర్లు ఇచ్చాడు. ఆ నోట్లు పోయిన డబ్బులోంచి వచ్చినవేనట. పోలీసులు ఇదంతా సాక్ష్యంగా ప్రవేశపెట్టబోతున్నారు."

"ఈ రాత్రంతా నేను కారు డ్రైవ్ చేయాల్సి వుంటుంది. రేపటికల్లా జెబ్సన్ సిటీలో వుంటానని మిసెస్ కార్బిన్‌తో చెప్పు," అన్నాడు మేసన్.

"మీరా మాట అంటారని నేను భయపడుతూనే వున్నాను. ఈ గొడవలో తల దూర్చాలని మీకు లేకపోతే అక్కడే బుద్ధిగా చేపలు పడుతూ కూర్చోక ఇక్కడికెందుకు ఫోన్ చేస్తారు? అసలు పేపర్లలో మీ పేరు రావడమే పొరపాటై పోయింది" అంది డెలా స్ట్రీట్.

మేసన్ నవ్వి ఫోన్ పెట్టేశాడు.

## 4

పెర్రిమేసన్ ఆఫీసులోని పెద్ద కుర్చీలో బైఠాయించాడు పాల్ డ్రేక్. అతనో డిటెక్టివ్. 'డ్రేక్ డిటెక్టివ్ ఏజెన్సీ' అనేది నడుపుతుంటాడు.

"నువ్వు పట్టుకున్నది ఎలుగుబంటి తోక పెర్రీ."

"ఏమిటి సంగతి పాల్? జెబ్సన్ సిటీలో నీ పప్పులేం ఉడకలేదా?"

"పప్పులకేం బాగానే వుడికాయ్. కానీ వండిన పదార్థం మాత్రం నీకు సయించేది కాదు. నీ క్లయింటు తన భార్యకిచ్చిన నోట్లు ఆ వాల్టులోంచి పోయిన డబ్బులోవి."

"ఆ నోట్లు అవేనని వాళ్ళకెలా తెలుసు?"

డ్రేక్ తన జేబులోంచి పాకెట్ సైజు నోటుబుక్కొకటి బయటికి లాగాడు. "మొత్తం వివరాలన్నీ ఇందులో వున్నాయి. జెబ్సన్ సిటీలో వున్న ప్రతీదీ జెబ్సన్ కంపెనీ చెప్పు చేతల్లోనే వుంటుంది— జార్జి అడీ అనే ముసలిపీనుగ తప్ప. సిటీ తీరానికి అయిదు మైళ్ళ దూరంలో సీమపందులు పెంచుతుంటాడతను. చెత్త పోగుచేసే బిజినెస్సు కూడా వుంది. పిల్లికి బిచ్చం పెట్టని పిసినిగొట్టు. ఇవాన్‌హో సిటీలో తప్ప అక్కడికి దగ్గర్లో బ్యాంకంటూ లేదు. అందుకని డబ్బంతా కూడబెడుతుంటాడు."

"దొంగతనం సంగతి చెప్పు. వాల్టుకు రంధ్రం చేయాలంటే యాసిటలిన్, గాంకుర్ని దొంగ లోపలికి చేరవేసి వుండాలి."

"కంపెనీ స్టోర్లోంచీ వాటిని నేరుగా తెచ్చేశారు. అక్కడ వాచ్‌మెన్‌గా పనిచేసే మన్సన్‌కు రోజూ అర్ధరాత్రిపూట ఓ గుక్క విస్కీ కొట్టడం అలవాటు. రాత్రిపూట విస్కీ తనని మెలకువగా వుంచుతుందంటాడతను. అఫ్‌కోర్స్, ఆ విషయం ఎవరికీ తెలీకూడదనుకో. కానీ ఎవరికో తెలిసింది. వాళ్ళందులో బార్బిచ్యురేట్స్ కలిపారు. వాచ్‌మెన్ మామూలుగా విస్కీ తాగాక అలాగేపడి నిద్రపోయాడు."

"కార్బిన్ దొంగ అనడానికి సాక్ష్యమేమిటి?"

"కార్బిన్ దొంగతనం చేసినట్టుగా పాత రికార్డుంది. క్రిమినల్ రికార్డున్న వాళ్ళని ఉద్యోగంలోకి తీసుకోవడం కంపెనీ పాలసీకి విరుద్ధం. అతనా విషయంలో అబద్ధం చెప్పి ఉద్యోగం సంపాయించాడు. మేనేజర్ ఫ్రాంక్ బెర్నాల్ విషయం తెలుసుకుని రాత్రి ఎనిమిది



ఆయేషా తనతో కలిసి నటించే కొత్త నటీమణులను ఏడిపిస్తుందనీ, ఇటీవల ఓ షూటింగ్‌లో మమతా కులకర్ణిని బాగా ఏడిపించిందనీ బొంబాయి సినీప్రపంచంలో అందరూ చెప్పుకున్నారు.

అయితే ఆయేషా మాత్రం అందుకు అంగీకరించలేదు.

### చెయ్యలేదే!

'ఇదంతా ఎవరో కావాలని నా మీద పన్నుతున్న కుట్ర. ఒకప్పుడు నేనూ కొత్తదాన్నే. అలాంటప్పుడు ఎవర్ని మాత్రం ఎందుకు అవమానిస్తాను? పైగా మమతా కులకర్ణి మాత్రం ఎందుకవమానిస్తాను? పైగా మమతా కులకర్ణి చాలా మంచి అమ్మాయి. ఆ అమ్మాయిని నేను ఏడిపించాననడం భావ్యం కాదు. అసలీదుష్ప్రచారం ఎవరు చేస్తున్నారో మీకేమైనా తెలుసా! ప్లీజ్! తెలిస్తే చెప్పండి' అంది.

న్నర గంటల వేళప్పుడు కార్బిన్‌ని పిలిపించి టపును వదిలిపెట్టి పొమ్మన్నాడు. ఆ మర్నాడు ఉదయమే కార్బిన్ టపును వదిలిపెట్టాడు. వెళ్ళేముందు భార్యకు కొంత డబ్బిచ్చాడు. దొంగతనంలో పోయిన డబ్బులో కొంత భాగమది.''

''ఆ విషయం వాళ్ళకెలా తెలుసు?'' అడిగాడు మేసన్.

''అదెలాగో మాత్రం నాకు తెలీదు. ఫ్రాంక్ బెర్నాల్ చాలా తెలివైన వాడు. కార్బిన్ తన భార్యకిచ్చిన డబ్బు ఆ వాల్టులోనిదేనని అతను నిరూపించగలడనేదే ఇప్పుడు అందరూ చెప్పుకుంటున్న కథ,'' చెప్పాడు డ్రేక్.

తర్వాత కొద్ది క్షణాలు మౌనంగా వుండి మళ్ళీ చెప్పసాగాడు. ''అక్కడికి దగ్గర్లో వున్న బ్యాంకు ఇవాన్‌హో సిటీలోదేనని చెప్పాగా. అక్కడ్నించి డబ్బు తెచ్చి నెలకు రెండుసార్లు కంపెనీ ఉద్యోగస్తులకు జీతాలివ్వడం జరుగుతుంది. క్యాషియర్‌గా పనిచేసే రాల్ఫ్ నెస్బిట్ కొత్తవాల్టు కావాలన్నాడు. అయితే అంత ఖర్చు ఓకే చేయడానికి ఫ్రాంక్ బెర్నాల్ ఒప్పుకోలేదు. జరిగిన దొంగతనంమీద రిపోర్టివ్వడానికి షికాగోలోని హెడ్డాఫీసుకు రమ్మని వాళ్ళిద్దరికీ కంపెనీ ఇప్పుడు ఆర్డరేసింది. బెర్నాల్‌ని మేనేజరుగా తీసిపారేసి అతని స్థానంలో నెస్బిట్‌ని నియమిస్తారని అప్పుడే పుకార్లు వినిపిస్తున్నాయి. కంపెనీ డైరెక్టర్లలో ఇద్దరికి బెర్నాలంటే పడదు. ప్రస్తుతం జరిగిన దొంగతనం వాళ్ళకు మంచి అవకాశమిచ్చింది. ఆ వాల్టు కాలం చెల్లిపోయిందని నెస్బిట్ గతంలో ఇచ్చిన రిపోర్టొకటి పాత ఫైళ్ళలోంచి తవ్వి తీశారు. ఆ రిపోర్టునే అప్పట్లో బెర్నాల్ నిర్లక్ష్యం చేశాడు,'' అంటూ ఓసారి నిట్టూర్చి, ''కేసు విచారణకు ఎప్పుడొస్తుంది పెర్రీ?'' అనడిగాడు.

''శుక్రవారం ఉదయం ప్రాథమిక విచారణ. కార్బిన్‌మీద వాళ్ళ కేసేమిటో అప్పుడు చూస్తాను.''

''వాళ్ళక్కడ నీకోసం వలపన్నారు,'' హెచ్చరించాడు డ్రేక్. ''జాగ్రత్త పెర్రీ. అక్కడి డిస్ట్రిక్ట్ అటార్నీ ఏదో అస్త్రం దాచిపెట్టాడు. నిన్ను ఆశ్చర్యంలో ముంచెత్తి నీచేత మట్టి కరిపించే ప్రయత్నంలో వున్నాడు,' అన్నాడు.

## 5

ఇవాన్‌హో కౌంటీకి చెందిన డిస్ట్రిక్ట్ అటార్నీ వెర్నన్ ఫ్లాషర్‌కి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సుదీర్ఘమైన అనుభవముంది. అయినప్పటికీ కోర్టులో తానెదుర్కోబోతున్నది పెర్రిమేసన్‌ని అనగానే నర్వస్‌గా కనిపిస్తున్నాడు. అయితే ఆ నర్వస్‌నెస్ చాటునే ఏదో ఆత్మవిశ్వాసం కూడా రహస్యంగా దాగుంది.

కోర్టు హాల్లో అందరి కళ్ళూ తనమీదే వున్నాయని గుర్తించిన జడ్జి హేజెల్ లీగల్ టెక్నికాలిటీలకు అంటిపెట్టుకుపోయి రూలింగ్స్ ఇవ్వడంలో దర్పం ప్రదర్శించసాగాడు. ఆయన ప్రతి కదలికలోనూ ఆ దర్పం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది.

అయితే పెర్రిమేసన్‌కు చిరాకు పుట్టించినవాళ్ళు మాత్రం ప్రేక్షకులుగా అక్కడికొచ్చిన జనమే. ఓ క్లయింటు హక్కుల్ని పరిరక్షించే లాయరుగా వాళ్ళు తనని చూస్తున్నారనిపించలేదతనికి. తిమ్మిని బమ్మిని చేసే మాంత్రికుడిగా చూస్తున్నారనిపించింది. జెబ్సన్ కంపెనీలో జరిగిన దొంగతనం అక్కడి వాళ్ళందర్నీ కుదిపేసింది. ఆరు మూరు చేసినా, మూరు ఆరుచేసినా పెర్రిమేసన్‌గారి లీగల్ ట్రిక్కులేవీ ఈసారి పనికిరావనే అభిప్రాయమే పెదాలు బిగించి కూర్చున్న వాళ్ళందరిలోనూ కనిపిస్తోంది.

వెర్నన్ ఫ్లాషర్ తను ప్రవేశపెట్టదల్చుకున్న సర్ప్రైజ్ ఎవిడెన్స్ కేసు ప్రారంభంలోనే కోర్టుముందుకు తెచ్చాడు. ఫ్రాంక్ బెర్నాల్ సాక్షిగా ప్రమాణ స్వీకారం చేసి దొంగతనానికి గురైన వాల్టు లొకేషన్ ఎలా వుంటుందో వర్ణిస్తూ దాని ఫోటోలు కొన్ని గుర్తించాడు. తర్వాత అతను సాక్షులకోసం కేటాయించిన కుర్చీలో వెనక్కి వాలుతుండగా డిస్ట్రిక్ట్ అటార్నీ ఉన్నట్టుండి అడిగాడు—

''ఆ వాల్టు కాలం చెల్లిపోయిందనడానికి మీకు తగిన కారణం ఏమైనా వుందా?''

''యస్సర్.''

''రాల్ఫ్ నెస్బిట్ అనే మీ సహోద్యోగి ఒకతను ఆ విషయం మీ దృష్టికి తెచ్చాడు. అవునా?''

''యస్సర్.''

''అప్పుడు మీరేం చేశారు?''

''నేను మూడు చర్యలు తీసుకున్నాను,'' చెప్పాడు బెర్నాల్. ''బోలెడు ఖర్చుతో చేయక్కర్లేకుండానే అందులోని డబ్బు సురక్షితంగా వుంచడం కోసం మొట్టమొదట స్పెషల్ నైట్ వాచ్‌మెన్ ఒకతన్ని పెట్టాను. తర్వాత అత్యుత్తమమైన బర్గ్లర్ అలారం ఏర్పాటు చేశాను. ఆ తర్వాత మేము జీతాలకోసం డబ్బు డ్రా చేసే ఇవాన్‌హో నేషనల్ బ్యాంకు వారితో ఒక అరేంజిమెంటు చేసుకున్నాను. దాని ప్రకారం బ్యాంకువారు మాకు డ్రా చేసిచ్చే ఇరవైడాలరు నోట్ల నెంబర్లు రాసుకోవడం జరుగుతుంది.''

ఆ మాట వింటూనే మేసన్ హఠాత్తుగా లేచి కూర్చుండిపోయాడు.

—మిగతాది వచ్చేవారం




రి షికపూర్ స్వంతంగా డిస్ట్రిబ్యూషన్ ఆఫీసు ప్రారంభించాడు. రిషికి వయసైపోతోంది కాబట్టి ఇటుపై నటించడం మానేసి వ్యాపారం చేసుకుంటాడనుకుంటున్నారంతా. కొందరు మిత్రులైతే ఈ విషయం అడిగారు కూడా.

అలా అడిగిన వారి మీద రిషి మండిపడ్డాడు.

## నాకేం ఖర్మ?

'నా చిత్రం 'దీవానా' పెద్ద హిట్ కాదా? మరో రెండేళ్ళు నటన మానను, అవసరం కూడా లేదు. మీకేమైనా పిచ్చా, వాదస్తమా? కళ్ళు బాగా పరీక్ష చేయించుకోండి. వ్యాపారం కోసం డిస్ట్రిబ్యూషన్ ప్రారంభించాను. తప్పేముంది?' అన్నాడట.



## నవ్వితే శిక్షటా?

మన టి.వి. అనౌన్సర్స్ అనౌన్స్ ప్రారంభించే ముందు, ముగించే ముందు ముత్యాలు వొలకబోసినట్లుండే చక్కని చిరునవ్వు నవ్వటాన్ని మీరు గమనించే ఉంటారు. ఇదే పని కనుక పాకిస్తాన్ మహిళా టి.వి. అనౌన్సర్స్ చేశారంటే ... కొంపలంటుకు పోతాయి. పెద్ద మొత్తంలో ఫెనాల్టీతో పాటు కొద్దో గొప్పో శిక్ష కూడా ఉంటుంది. ఇస్లామిక్ సాంప్రదాయం ప్రకారం పదిమంది ముందు మహిళలు నవ్వరాదు. ఈ కారణంగానే మామూలుగానే కాదు. నవ్వవలసిన ఆనందకరమైన వార్తను చదివేటప్పుడు కూడా పాకిస్తాన్ టి.వి. అనౌన్సర్స్ నవ్వేందుకు వీలు లేదు. బిగుసుకు పోయి చదవాల్సిందే పాపం!!

– ముద్దా విజయలక్ష్మి.